## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 125

# ఇది పరీక్షించబడుచున్న కాలము

## (It is testing time)

"ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని అవసరమును బట్టి నానా విధములైన శోధనల చేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది. నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు "కారణమగును" (1 పేతురు 1:1-9).

ఇప్పుడు కొందరు జయశాలురను గూర్చి మనము మాట్లాడుకొందాము. నోవహు కాలములో, ఈరోజు యున్నట్లుగా. దీనిని 5 యేసుక్రీస్తు మాదిరిగా చూపారు. నోవహు కాలము ఈరోజుకు మాధిరగా యున్నది. యేసు దానిని సూచిస్తూ చెప్పాడు. "నోవహు దినములలో జరిగియున్నట్లుగా, మనుష్య కుమారుని "రాకడలోనూ జరుగును". (లూకా 17:26-27) గమనించండి, జలప్రళయమునకు మందున్న ప్రపంచములో, అక్కడ యున్నవారు ఎనిమిది మంది జయశాలురే ఎనిమిదిమంది జయించారు. వారు నిజమైన వారు, అసలైన జయశాలురు. అక్కడ నొవహు యొక్క ముగ్గురు కుమారులు, వారి భార్యలు, నోవహు మరియు అతని భార్య (ఆది 6:8) ఎనిమిది మంది జయించారు. సరియైన సమయములో వారే ఓడలో ప్రవేశించారు. వారు దానిని ఎలా చేయగలిగారు? వారు దేవుని యొక్క వాక్యమును విన్నారు. వారు ద్వారమునకు బయట పట్టబడలేదు. వారు ద్వారమునకు లోపల పట్టబడ్డారు. ఓ.. నా ప్రియమైన స్నేహితులారా, అతలుపు మూసివేయబడ నీయవద్దు!

ఎల్లప్పుడు దేవుని యొక్క ఏర్పాటులో అక్కడ ఒక ఓడయున్నది. ఆయన ప్రజలను రక్షించుటకు నోవహు కాలములో అక్కడ ఒక ఓడయుండి యున్నది. ధర్మశాస్త్రము యొక్క కాలములో అక్కడ ఒక ఓడ యున్నది. అదే నిబంధన మందసము, ధర్మశాస్త్రము యొక్క కాలములో వారు మందసమును వెంబడించిరి. ఇప్పుడు అక్కడ ఒక మూడవ యుగమున్నది; నోవహు కాలములో వలె, లోతుకాలములో

వలె, మరియు ఇప్పుడు ఈ కాలములో, ఇప్పుడు అక్కడ ఒక ఓడయున్నది. మరియు ఆ ఓడ ఒక సంఘశాఖకాదు, లేక నీవు చేయు మంచి కార్యములు కాదు. "ఒకే ఆత్మ ద్వారా మనమందరము, ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము. ఆ రాజ్యపు ఆధిపత్యములోనికి, ఒకే ఆత్మ సంభంధమైన బాప్తిస్మము", (1కొరంథీ 12:13). నీవు ఎంత మంచివాడవైనా, ఎంత చెడ్డవాడవైనా, ఏమైయున్నప్పటికి, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము ద్వారా నీవు ఆ రాజ్యములో యున్నావు (ఎఫెసీ 4:4-6), చూడండి? ఆ విధానములోనే నీవు జయిస్తావు. చిందించబడిన రక్తము క్రిందయున్న వారందరూ జయశాలురే (ప్రకటన 12:11), ఏలయనగా నీకై నీవుగా, నీవు జయించలేవు. నీ కొరకు జయించువాడు ఆయనైయున్నాడు (రోమా 8:37) నీవు విశ్రాంతి పొందుచున్నావు..

సోదరుడా, అలాగైతే, నేను అక్కడ యున్నానని నేను ఎలా ఎరుగగలను?" నీవు ఏరకమైన జీవితమును జీవించుచున్నావో గమనించుము. సరిగ్గా చుట్టూచూడుము. అది దానంతట అదే నీ నుండి బయటకు జీవించుచున్నదేమో, చూడుము. లేనిచో నీవు ప్రయాసపడాలి మరియు లాగుకోవాలి. " చూడండి, అప్పుడు నీవు దానిని చేయుచున్నావు. కానీ దానిని చేయుటకు ప్రయత్నము చేయవద్దు.

నీవు ఎన్నడైనా ప్రయత్నించావా? అవును? అలా చేయవద్దు. సరిగ్గా ఒక చిన్న బిడ్డ యొక్క చేతిని చేయిలో ఉంచినట్లుగా, మీరు చూడండి. "హనీ, నీ కోటును వేసుకో" అతడు దానిని చేయలేదు. అచిన్న చేయి పైకి క్రిందకు చుట్టూయున్నది. అది నీ యొక్క తిన్నని చేతిని తీసుకొంటుంది, దానిలో పెట్టుటకు తె?త దారుడు.

ఓ, నేను ఎంత సంతోషముగా యున్నానో, నేను నా చేతిని తండ్రికి లోపరచి, ఇలా అంటాను.

"ప్రభువైన యేసు, నేను అక్కడ ప్రవేశించలేను. నీవు నాకు సహాయము చేయుము. కోటును నా మీదయుంచుము" నేను ప్రయత్నము చేయుట మానివేస్తాను. కేవలము ఆయననే చేయనిమ్ము. చూడండి? ఆ చిన్న బిడ్డ దానిని ప్రయత్నము చేస్తూ యున్నట్లైతే, "ఓ, నేను దానిని చేయగలను. నేను దానిని చేయగలను". అప్పుడు ఆ బిడ్డ తన చేతిని ప్రతి చోట యుంచుతాడు. అతడు దానిని చేయలేదు.

నీవు దానిని చేయలేవు, నేను దానిని చేయలేను. అయితే ఆయన దానిని చేయు వరకు మనము పట్టుకొని యుందాము (1 థెస్స 4:11ఎ). కేవలము ఆయనకు లోబడుము, "ప్రభువా, ఇక్కడ నేనున్నాను. సరిగ్గా నన్ను ఏమి చేయలేని వాడిగా యుండనిమ్ము. నేను లోబడుచున్నాను. నీవు సరియైన స్థానములో నా చేతిని యుంచుము. అదే విజయము. అదే జయించుట.

నీవు జయించ వలసిన దేమనగా నిన్నునీవే, నీ ఆలోచన, నీ పని, నిన్నునీవు ఆయనకు "లో పచ్చుకొమ్ము. ఆయన నీ కొరకు జయించియున్నాడు. మార్గము ఆయనకు తెలియును; మనకు తెలియదు. అయితే నోవహు కాలములో అక్కడ ఎనిమిది మంది జయశాలురున్నారు. మరియు వారే లోనికి వెళ్ళినవారు. వారు లోపల పట్టుబడ్డారు. ఇప్పుడు, చూడండి. స్నేహితులారా. మీరు ఏమి చేసినా, ఇప్పుడు ఎవరు వింటున్నారు. లేక దీని తరువాత ఎవరు వింటారు. సమయము ఎంతో మించిపోయింది, మరియు నీవు మంచి ఉద్దేశ్యమును కలిగియున్నావు. అయితే లోపల పట్టుబడుము, ఇప్పుడు, నీవు ఇబ్బంది పడవద్దు. "కాగా పొందరోరు వాని నలనైనను ప్రయాసపడు వాని వలనైనను కాదు గాని, కరుణించు దేవుని వలనే "అగును". (రోమా 9:14-18). కేవలము దేవునిని రానిమ్ము. కేవలము నిన్ను నీవు ఆయనకు లోపరచుకొమ్ము మరియు ముందుకు సాగిపొమ్ము, పరిపూర్ణమైన విశ్వాసముతో, తృప్తి చెందిన విశ్వాసముతో, అదే, "ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించెను (రోమా 4:19-21). ఒక సంఘశాఖలో చేరుటకాదు, మరొక సంఘశాఖలో చేరుటకాదు, ఇది, అది, నడుపుట కాదు, లేక మరొకటి, దీనిని ప్రయత్నము చేయుటకాదు. కేవలము దేవునికి నిన్ను నీవు లో పర్చుకొనుము, మరియు ప్రశాంతముగా, నెమ్మదిగా ఆయనతో నడువుము. ఆయనతో నడుస్తూనే యుండుము (గలతీ 5:25). అది సత్యము,

ఇప్పుడు, పరీక్షించబడుటకు మనము ఎదురు చూశాము. అది ఒక మంచి పాటమై యున్నది. "దేవుని యొద్దకు వచ్చు వ్యక్తి మొదటగా పరీక్షించబడాలి". పరీక్షించబడుట (ఏమిటి?) వాక్యముతో, అది దేవుని యొక్క పరీక్ష. "నీవు దానిని నమ్ముతావా?" దేవుని యొద్దకు వచ్చువాడు తప్పక పరీక్షించబడాలి (హెబ్రీ 12:4-10), అది మాత్రమే అతడు ఒక దేవుని బిడ్డ అని చూపుతుంది, అప్పుడు, చూడండి, పరీక్ష పైకి వచ్చినపుడు, పరీక్షించబడాలి. ఒక పరీక్ష నీకు ఇవ్వబడకుండా, నీవు

జయించలేవు. నీవు జయిస్తావో లేక జయించలేవో, అది చూచుట కొరకై యున్నది. యేసు అన్నాడు, “జయించువానికి, పరీక్ష (ప్రకటన 3:21). నీకు ఎన్నడైనా సంభవించిన అతి గొప్ప కార్యము పరీక్షయైయున్నది. అది లేఖనములో వ్రాయబడి యున్నదని నేను నమ్ముతాను, పేతురు అన్నాడు. “ప్రశస్తమైన బంగారము కంటే మన శోధనలు ఎ ఎక్కువ విలువగలవి (1 పేతురు 1:6-7). ఇది పరీక్షించబడుచున్న సమయము. మనము పరీక్షించబడినపుడు, “అది ఒక మంచి ఋజువు ఏమనగా దేవుడు మనతోయున్నాడు. ఏలయనగా దేవుని యొక్క పిల్లలందరూ పరీక్షించబడి యున్నారు మరియు శోధించబడియున్నారు.

షద్రక్, మెషక్, అబెద్నగోలు, దానియేలు ఒక ప్రవక్తయై యున్నాడు. (దానియేలు 3:8-30) మరియు ఆ దినమునయున్న సంఘముయొక్క సంఖ్య అదే. నలుగురు, తె॥త॥ దారుడు, నాభావము, వధువు.. అదే జయించువారి మొక్క సంఖ్య. ఆ జయశాలురు పరీక్షకు ఉంచబడ్డారు. మరియు ప్రతి జయశాలి పరీక్షించబడాలి. దేవుని వాక్యము ఏమి చెప్పిందో దానిని మీరు వెనుకకు తీసుకోండి. లేని యెడల మీరు తీవ్రమైన అగ్నిగుండములో పడవేయబడతారు”. వాక్యమును తప్ప వారు సమస్తమును నిరాకరించారు (1 యోహాను 5:4).

“ప్రారంభించువాడు కాదు; కాని దానిని ముగించువారే”, అనేకులు పరుగును ప్రారంభింస్తారు. కాని అక్కడ ఒక్కడే దానిని ముగిస్తాడు (2తిమోతి 2:4-5, 1కొరింథీ 9:24-27). అనేక సంఘములు, అనేక గుంపుల ప్రజలు ప్రారంభిస్తారు. కాని అక్కడ ఒక్క గుంపే దానిని ముగిస్తుంది. అదే జయించువారు.

గమనించండి. బాప్తిస్మమిచ్చు యోహాను కాలములో, అక్కడ జయించిన ఆరుగురు కనుగొన బడ్డారు. అన్ని యుగములో, వారు జయించువారిని కలిగియున్నారు. యోహాను కాలములో వారు అడుగంటిని కలిగియున్నారు. అదే యోసేపు, మరియు జెకర్యా, ఎలిజిబెత్, షిమియోను మరియు హన్నా ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ, ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ. చూడండీ, క్రీస్తుకు మరియు సంఘమునకు మాదిరి; క్రీస్తు మరియు సంఘము; క్రీస్తు మరియు సంఘము, క్రీస్తు. సంఘము, జయించుట అనగా భావము, “దయ్యమును వాడి యొక్క ఎత్తుగడలన్నిటిలో గుర్తించుట అనేక మంది ప్రజలు అంటారు. అక్కడ దయ్యము లేదు. అది కేవలము ఒక తలంపు అంటారు. “దానిని

నీవు నమ్మవద్దు. అక్కడ ఒక నిజమైన దయ్యమున్నది. వాడు నీవలెనే, ఎవ్వరివలె, నిజమైన వాడైయున్నాడు. ఒక నిజమైన దయ్యము మరియు నీవు నిజముగా వాడిని గుర్తించాలి. వాడు ఒక దయ్యమై యున్నాడని నీవు తప్పక గుర్తించాలి. తరువాత, అదే సమయములో, నీవు వాడిని గుర్తిస్తావు మరియు వాడు ఒక దయ్యమైయున్నాడని తెలుసుకొంటావు, మరియు వాడు నీకు వ్యతిరేకియై యున్నాడు. అప్పుడు, వాడిని జయించుటకు నీలోని దేవుడు వాడి కంటే గొప్పవాడై యున్నాడని మరియు బలవంతుడై యున్నాడని, నీవు తప్పక గుర్తించాలి, మరియు నీలో యున్న వాడు ఇది వరకే వాడిని జయించియున్నాడు. మరియు ఆయన కృప ద్వారా, నీవు వాడికి జోడు కంటె ఎక్కువైనవాడవు, ఆమెన్, నీవు గుర్తించినపుడు, అది నిజముగా అక్కడ జయించుటయున్నది. నీవు వెనుకకు చూసి, “నేను ఇది చేయుచున్నాను, అది చేయుచున్నాను”, అని అంటే, అప్పుడు, లేదు, నీవు ఓడిపోయావు. అయితే, “కాబట్టి ఇప్పుడు క్రీస్తుయేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు, శరీరమును అనుసరింపక ఆత్మను అనుసరించి నడుచుకొనువారు” (రోమా 8:6). అప్పుడు నీవు జయించావని. గ్రహిస్తావు.

నీకు తెలుసా, వాడు ఒక దయ్యమైయున్నాడు. నీకు ఒక రోగము యున్నది, మరియు అది ఒక రోగము అని నేను నమ్మను, “అని నీవంటే, ఓ, అవును, అది ఒక రోగమైయున్నది. నీకు క్యాన్సర్ వ్యాదియున్నది. అది ఒక క్యాన్సర్ రోగము అని నీవు నమ్మవు” కాని అది ఒక క్యాన్సర్ వ్యాధి యైయున్నది, కాని గుర్తుంచుకో, “మీలోయున్న వాడు లోకములో యున్న వానికంటె గొప్పవాడు”. (1 యోహాను 4:4). నీలోయున్న పరిశుఎ ద్ధాత్ముడు, దానిని ఇది వరకే జయించియున్నాడని నీవు తప్పక నమ్మాలి. ఆయన నీలో యున్నాడు. ఆయన ద్వారా నీవు జయించగలవు. అది ఖచ్చితముగా అర్థవంతమైనది. ఖచ్చితముగా అమార్గములోనే లేఖనము వ్రాయబడియున్నది. జయించుట!

ప్రభువైన యేసు, అది ఎలా జరిగించబడియున్నదో నీవు మాకు చెప్పావు. నీవు మాకు చెప్పుట మాత్రమేకాదు, అది ఎలా జరిగించబడియున్నదో చూపించావు. నీవు మమ్మును నడిపించావు. దానిని ఎలా చేయాలో నీవు మాకు చూపించావు; మాలోనికి వాక్యమును స్వీకరించి, ఆ వాక్యమును పట్టుకొనియుండు నిశ్చయతను కలిగియుండాలి, “అది ఈలాగు వ్రాయబడియున్నది”, (మత్తయి 4:1-11) ప్రతి

శోధనలో అయితే దీనులుగా యుండండి, దీనులుగా నడవండి (యాకోబు 4:6). అప్పుడు, విద్వారా మేము జయించియున్నాము, నీ యొక్క శక్తి ద్వారా ఇది వరకే మా శత్రువును జయించియున్నాము. మేము చేయవలసిన ఒకే కార్యము ఏమనగా, విశ్వాసముతో దీనులుగా నడవండి, దానిని నమ్మండి. మన పరిశుద్ధాత్మ యొక్క గుర్తింపును చూపినపుడు, సాతాను కదిలి వెళ్ళిపోవలసియున్నాడు. (1)

దేవుడు ఒక వాగ్దానమును అబ్రహాముకు ఇచ్చినందున అతనిని పరీక్షించెను. ఆయన ఏమి వాగ్దానము చేశాడో లేక ఆయన ఏమి చెప్పాడో, వాగ్దానమునకు ముందు అతడు. యోగ్యుడైయున్నాడా అని నిశ్చయించుకొనగోరెను. కాబట్టి ఆయన సంతానము ద్వారా ప్రపంచమంతా దీవించబడుతుందని అబ్రహామునకు వాగ్దానము చేయబడి యుండెను. (ఆది 22:14-19)

అదే అతడు ఒక కుమారుని పొందుతాడని, మరియు ఈ కుమారుడు, అతని నుండి వచ్చే ముందుకు వచ్చే సంతానము తప్పక ప్రపంచమంతటిని దీవిస్తుంది (రోమా 1:13-21), మరియు అబ్రహాము, అతనికి వాగ్దానము ఇయ్యబడినపుడు, అతనికి డెబ్బది అయిదు సంవత్సరములు, మరియు అతని భార్యయైన శారాకు అరవై ఐదు సంవత్సరములు, బైబిలు మనకు చెప్పియున్నది. అదేమనగా అతడు దేవుని వాగ్దానమును బట్టి అవిశ్వాసముతో వెనుదీయక బలముగా దేవునిని స్తుతించెను. మరియు దేవుడు ప్రతి సారి అతనిని పరీక్షించెను. అయితే ఆ దీవెన సంభవించక పోవుటకు ముందు, అతడు అతని యొక్క చివరి పరీక్షకు వచ్చెను..

అబ్రహాము యొక్క సంతానముతో అది ఆ విధానములోనే యుంటుంది. ఆయన వాగ్దానమును ఇచ్చుటకు ముందు, దేవుడు మనకు చివరి పరీక్షను ఇచ్చును. చివరి పరీక్ష నీవు "దానిపై ఎలా స్పందిస్తావో దానిని చూచుట కొరకు..... మరియు దేవుడు ఈ పరీక్షను అబ్రహామునకు ఇచ్చినప్పుడు, అతడు ప్రారంభించియున్నప్పుడు ఎంత నమ్మకముగా యున్నాడో, అంతే నమ్మకముగా "ఆయన ఇతనిని కనుగొనెను. స్వస్థత కొరకు మనము ఆయన వాగ్దానమును తీసుకొని, దానిని అంగీకరించిన సమయమున మనము ఎంత నమ్మకముగా నిలబడి యున్నామో, ఇప్పుడు వైధ్యుడు ఏమి చెప్పినా లెక్క కాదు, కేవలము నమ్మకముగా నిలబడి యుంటే, అది ఎలాటి దీవెనగా యుంటుందో.

అతడు దానిని చేసినపుడు, అతడు తన ఒక్కడైయున్న కుమారుని ఎన్నడూ వెనుదీయక, ఆ ఖడ్గమును ఇస్సాకు రొమ్ములోనికి గ్రుచ్చి అతని యొక్క సాక్ష్యమును నాశనము చేయుట కొరకు సిద్ధపడెను....అతడు ఒక కుమారుని పొందబోవు చున్నాడని ఎరిగిన భూమి అంతటి గుండా అతడు అతడు సాక్ష్యమునిచ్చెను. మరియు తరువాత అతని కుమారుడు కలిగినప్పుడు, అతని యొక్క సాక్ష్యమును నెరవేర్చుటకు యున్న ఒకే నిరీక్షణను నాశనము చేయుటకు, తిరిగి రెండవసారి (రెండవ పరీక్ష. తె॥త॥ దారుడు) అడుగబడెను. దేవుని యందు అతనికి యున్న విశ్వాసము పట్ల యధార్ధతను చూసినపుడు, దేవుడు పరలోకము నుండి క్రిందికి చూసి ఇలా " అన్నాడు. "నేను నిన్ను దీవించి విస్తరింపచేస్తాను. మరియు నీ సంతానము తమ శత్రువు యొక్క గవినిని స్వాధీనపర్చు కొంటుందని, నేను నా తోడని ప్రమాణము చేయుచున్నాను. (2)

Refernce:

[1] "How Can I Overcome" (63-0825M), par. 64-65,68-76,86,89,105-106,181

[2] "Possessing the Enemy's Gates" (59-1108), par.9-11

"Spiritual Building - Stone No. 35 (New 2014) from the Revealed Word""of this hour, compiled by: Gerd Rodewald, Friedensor. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de

There's coming one with a Message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material,"""until every predestinated Seed of God has heard II.

IBro. Branham in "Conduct-Order-Doctrine", pg. 724]

Daniel Kattupalli
( (PO) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P. Pin - 521230. Cell: 96033 51718

(First print: January 2016, 1000 Copies)